www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 12 ఏప్రిల్ 2023
5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్
కోనసీమ

ఎన్‌టిఆర్ కాలనీకి పూర్తిస్థాయిలో తాగునీరు

ప్రజాశక్తి వార్త స్పందన

ప్రజాశక్తి - మామిడికుదురు

తాగునీటి సరఫరానుపర్యవేక్షిస్తున్న కార్యదర్శి

లూటుకురు శివారు ఎన్ జి ఆర్ కాలనీలో ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ వాటర్ ట్యాప్‌లు సరి చేయించి మంగళవారం పూర్తి స్థాయి తాగునీరు సరఫరా చేసినట్లు పంచాయతీ కార్యదర్శి పిఎస్‌ఎన్.రాజు 'ప్రజాశక్తి'కి తెలిపారు. 'నిరుపయోగంగా సంపద కేంద్రాలు' ప్రజాశక్తి కథనంలో భాగంగా వచ్చిన 'తాగునీరు లేక అల్లాడుతున్న ఎన్‌టిఆర్ కాలనీ" వార్తకు ఆయన స్పందించారు. సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌చే కాలనీ అంతటా వాటర్ ట్యాప్ లు సరి చేయించారు. కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- కలెక్టర్ హిమాన్షు శుక్లా
- ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ జిల్లా సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రజాశక్తి-అమలాపురం

ఎస్‌సి, ఎస్‌టిల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమనిజిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి పౌర హక్కుల రక్షణ ఎస్‌సి, ఎస్‌టి దురాగతాల నివారణ చట్టం అమలుపై ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎస్‌సి, ఎస్‌టిలపై దాడులు జరగకుండా చూడాల్సిన బాధ్యత, అవగాహన పెంపొందించాల్సిన అవసరత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. షెడ్యూల్ కులాలు తెగల అట్రాసిటీ కింద నమోదైన కేసుల సత్వరం పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. 60 రోజుల్లో ఛార్జి సీట్లు దాఖలు చేయాలని, ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక కోర్టుల్లో కేసుల సత్వర పరిష్కారం కొరకు ఎటువంటి జాప్యం జరగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. వసతి గృహాల అభివద్ధికి, శ్మశానవాటికలు అభివద్ధికి సిఎస్‌ఆర్ నిధుల ద్వారా చర్యలు చేపడతామన్నారు.

కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు

పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ తమ నియోజకవర్గ పరిధిలో రెండు కేసులు ఉన్నాయన్నారు. వాటి పరిష్కార సరళని వేగవంతం చేస్తూ బాధిత కుటుంబాలకు గృహాలు మంజూరు చేయడంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కేసులు సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.

30 రోజుల్లో విచారణ పూర్తిచేయాలి

జిల్లా ఎస్‌పి సిహెచ్.సుధీర్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ 2020లో 72 కేసులు, 2021లో 77 కేసులు 2022లో 99 కేసులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. కేసులకు సంబంధించి విచారణ ప్రక్రియను 30 రోజుల్లో పూర్తి చేయాలని ఆయన పోలీసు అధికారులకు సూచించారు. డివిజన్ల వారీగా కేసుల పెండింగ్ పై సమీక్షించారు. మొత్తం 180 కేసులు పెండింగ్లో ఉన్నాయని, ఎఫ్‌ఐఆర్ పోస్ట్‌మార్టం మెడికల్ పరీక్షలు స్థాయిలో 110 కేసులు ఉన్నాయని తెలిపారు. ఎఫ్‌ఐఆర్ స్థాయిలో 47 కేసులు ఛార్జిషీటు స్థాయిలో 78 కేసులు ఉన్నాయని ఈ కేసులకు సంబంధించి రూ.1,25,02,500లు పరిహారాలుగా అందించారన్నారు. 2022 నాలుగో త్రైమాసకంలో ఎఫ్‌ఐఆర్ స్థాయిలో 46 కేసులకు గాను, రూ.20,95,000లు ఛార్జి షీటు స్థాయిలో 18 కేసుల కు గాను రూ.19,31,250 లు పరిహారాలు అందించారన్నారు. ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో ఎఫ్‌ఐఆర్ స్థాయిలో 30 కేసులకుగాను రూ.19,25,000లు, ఛార్జిషీటు స్థాయిలో 36 కేసులకు గాను రూ.35,12,500లు పరిహారాలుగా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, హెచ్‌ఎం, సాంఘిక సంక్షేమ శాఖ జెడి పి.జ్యోతిలక్ష్మి దేవి, ఆర్‌డిఒలు, డిఎస్‌పిలు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై కార్మికుల ఆగ్రహం

సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరంలో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

ఎపి మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్ పాల్గొని కార్మికుల ఉద్దేశించి మాట్లా డారు. వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. కార్మికులు, ఉద్యోగుల పట్ల చులకన భావంతో వ్యహరిస్తు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐదేళ్ల సర్వీస్ ఉన్న ఉన్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాడ్యూటీ కల్పించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. బదిలీగా పనిచేస్తున్న కార్మికులను ఆప్కాస్‌లో తీసుకోవాలని డిమాండ్ చేశా రు. కరోనా సమయంలో బదిలీగా పనిచేస్తున్న కార్మికులు అనేక సేవలందించారన్నారు. ఈనాటికీ వారిని ఆప్కాస్‌లోకి తీసుకుపోవడం బాధాకం ´మన్నారు. ఇప్పుడుకైనా బదిలీలుగా పనిచేస్తున్న కార్మికులను ఆప్కాస్‌లోకి తీసుకోవాలని అంతకు ముందు పనిచేస్తున్న కార్మికుల్లో ఐదు సంవత్సరాలు వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పేట్టా శివప్రసాద్, ఎం.శ్రీనివాసరావు, సురేష్, రమేష్ అరుణ్ కుమార్, బాలయోగి, నిమ్మ కాయల వెంకటేష్, భారతి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యవసాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాము బాలయ్య సంఘీభావం తెలియజేశారు.

వేతనాలు చెల్లించాలని మున్సిపల్ కార్మికుల ధర్నా

మండపేటలో కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికుల ధర్నా

మండపేట వేతనాలు చెల్లించాలంటూ మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రతినెల 1న జీతాలు చెల్లిస్తామంటూ వైసిపి ప్రభుత్వం ఆప్కాస్‌ను ఏర్పాటు చేసింది. అయితే నేటికీ వేతనాలు అందలేదన్నారు. దీంతో ఇబ్బందులు పడుతున్నామని కార్మికుల ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో పాటు గ్రాట్యుటీ కూడా చెల్లించాలన్నారు. ఇవేమీ కార్మికులకు వర్తింప జేయ కుండా ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయిస్తుం దన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మిక నాయకులు కొమరపు నరేంద్ర, బంగారు కొండ, లోవ రాజు, చిన్న, వినోద్, శ్రీను, దయానందం, అప్పా రావు, శంకర్,హరి, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం బార్ అసోసియేషన్ కార్యవర్గం

పట్టణంలోని రామచంద్రపురం బార్ అసోసియేషన్ ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల అధికారులుగా టిఎస్ఎస్.చలపతి కుమార్, గాడేపల్లి సతీష్, బండి శ్రీనివాస్, నరేంద్ర కుమార్లు వ్యవహరించారు. మొత్తం 179 మంది సభ్యులు ఉండగా 161 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు వివరించారు. ఈ ఎన్నికల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పిల్లి మురళీమోహన్ వెంకట రమణ గెలుపొందారు. కార్యదర్శిగా వాడ్రేవు సాయిప్రసాద్, సహాయ కార్యదర్శిగా చిన్నం వీరెడ్డి, ఉపాధ్యక్షులుగా డివిఎస్ శర్మ, పలివెల సత్యనారాయణలు, ట్రెజరర్ గా జక్కుల చక్రవర్తి ఎన్నికయ్యారు. వీరందరి చేత మాజీ అధ్యక్షులు ఎం. హరినాథ్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో న్యాయవాదులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యదర్శి వాడ్రేవు సాయి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కోర్టును రామచంద్రపురం తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తామన్నారు.

సంక్షేమానికి మద్దతుగా నిలవాలి

ప్రజాశక్తి -కాట్రేనికోన

భూమి పూజలో పాల్గొన్న ముమ్మిడివరం ఎంఎల్ఎ

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న వైసిపి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ప్రజలను కోరారు. గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని తిమ్మాపురం, వెంకమ్మచెరువు, పండువాని చెరువు గ్రామాలలో గడపగడపకు వెళ్లి ప్రజలను కలుసుకున్నారు అంతకుముందు తిమ్మాపురం రామాలయం పక్కన సిఎస్‌ఆర్ నిధులు రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న కల్యాణ మండపం నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి పాలెపు లక్ష్మీ ధర్మా రావు, జెడ్‌పిటిసి సభ్యులు సభ్యులు నేల కిషోర్ కుమార్, నడుంపల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** స్థానిక కండ్రిక పేట గహసారథులు సూదివరపు శ్రీను ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. **కొత్తపేట** మండల పరిధిలోని మోడేకుర్రు, గంటి, కొత్తపేట గోగివారిపేట గ్రామాల్లో జెడ్‌పిటిసి సభ్యురాలు గూడపాటి రమాదేవి ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి

ప్రజాశక్తి-కాట్రేనికోన

ఎపిఎస్ బిసిఎల్ అమలాపురం పరిధిలో పని చేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని కోరుతూ మద్యం షాపుల్లో సూపర్‌వైజర్లు, సేల్స్ మెన్ లు గా పనిచేస్తున్న సిబ్బంది మంగళవారం ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. 2019 నవంబర్ 1 నుంచి అమలాపురం పరిధిలో ప్రభుత్వ మద్యం షాపు ల నందు సుమారు 58 మంది సూపర్‌వైజర్లు, సేల్స్ మెన్లగా విధులు నిర్వహిస్తున్నామని కరోనా సమయంలో కూడా విధులను సక్రమంగా నిర్వర్తించామన్నారు. సిఎం జగన్ కల్పించిన అవకాశం ద్వారా ఉపాధిని పొందుతూ కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు. కానీ ఈ మధ్యకాలంలో తమపై అధికారులు సెక్యూరిటీ బాండ్లు అడుగుతున్నారని, సెక్యూరిటీ బాండ్ సమర్పించక పోతే ఉద్యోగం నుండి తొలగిస్తామని అధికారులు చెబుతున్నారని అన్నారు. దీనిపై సిఎంతో మాట్లాడి ఉద్యోగ భద్రత కల్పించాలని లేఖలో పేర్కొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

ఒలింపియాడ్‌లో 'శ్రీచైతన్య' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మండపేట

ఐఎన్‌టిఎస్‌ఒ ఒలింపియడ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండవదశ పోటీపరీక్ష ఫలితాల్లో తాపేశ్వరం శ్రీచైతన్య విద్యార్థులు ప్రతిభ కనబరచి 1,3,4,5 బహుమతులతో పాటు74 మంది బంగారుపతకాలు, ప్రశంసా పత్రాలు కైవసం చేసుకున్నారని స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. రీజనల్ ఇన్చార్జ్ నరేష్, కో ఆర్డినేటర్ కిరణ్ పాండే, వైస్ ప్రిన్సిపల్ రాము, డిన్ అరుణ్, సి-ఇంచార్జి లీలాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఎస్‌సి సెల్ జిల్లా అధికార ప్రతినిధిగా వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-అయినవిల్లి

రాష్ట్ర ఎస్‌సి సెల్ అధ్యక్షులు యంయస్.రాజు ఆదేశాల మేరకు నేదునూరు గ్రామానికి చెందిన పార్టీ నాయకులు మోత వెంకటేశ్వరావు జిల్లా ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షులు పొద్దోకు నారాయణరావు, అయినవిల్లి మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిట్టూరి శ్రీనివాస్, కుడుపూడి దుర్గారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధికారికంగా ప్రకటించారు.

కార్టూ'నిజం'

ఇక్కడ మేకవన్నె పులులు ఎక్కువ మరి

ఘనంగా మహాత్మా పూలే జయంతి

కెవిపిఎస్ ఆధ్వర్యంలో పూలే జయంతి

ప్రజాశక్తి-యంత్రాంగం

సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని మంగళవారం జిల్లాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. **అమలాపురం** జ్యోతిరావ్ పూలే జయంతిని జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి, కలెక్టర్ హిమాన్షు శుక్లా తదితరులు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కు ల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ధూళిపాటి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి పశ్చిమాల వసంత కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు వాకపల్లి హరీష్, ఉండ్రాజవరపు ప్రసాద్, అయితాబత్తుల ఈశ్వర్, నిమ్మకాయల వెంకటేష్, శెట్టిబత్తుల తులసీరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం** పూలే అంబేద్కర్ భావజాల వారోత్సవాలు ఐ పోలవరంలో ప్రారంభమయ్యాయి. **అంబాజీపేట** పూలే జయంతి సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయం వద్ద పూలే విగ్రహానికి మండల టిడిపి కార్యదర్శి గూడాల ఫణి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు వక్కలంక బుల్లియ్య సమకూర్చిన దుప్పట్లు పేదలకు పంపిణీ చేశారు. **ఆలమూరు** పూలే జయంతిని స్థానిక బిసి కమ్యూనిటీ హాల్ నందు శెట్టిబలిజ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. జొన్నాడ సర్పంచ్ కట్టా శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాంద్ర నాగ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ డి.దొరబాబు అన్నారు. **కొత్తపేట** స్థానిక బస్టాండ్ సెంటర్ లో ఉన్న జ్యోతిరావ్ పూలే విగ్రహానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు పూలమాలవేసి నివాళులర్పించారు. **అయినవిల్లి** తొత్తరముడి పంచాయతి వద్ద గ్రామ సర్పంచ్ వార జయసావిత్రి, కార్యదర్శి జి రవి సచివాలయ సిబ్బందితో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. **మండపేట** జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతిలో ఎంఎల్‌ఎసి తోట తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** కపిలేశ్వరపురం బస్టాండ్ సెంటర్ సమీపంలో మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. **రావులపాలెం** ముమ్మిడివరప్పాడు గ్రామంలో పూలే చిత్ర పటానికి కొత్తపేట ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. **ఉప్పలగుప్తం** ఉప్పలగుప్తంలో ఏర్పాటుచేసిన పూలే జయంతి వేడుకల్లో ఎంఎల్‌సిలు కుడిపూడి సూర్యనారాయణ, రావు, బొమ్మి ఇజ్రాయిల్‌లు, అమలాపురం మున్సిపల్ ఛైర్మన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాల్లో జరిగిన జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. **అమలాపురం రూరల్** కామనగరువు పంచాయతీ వద్ద సర్పంచ్, సర్పంచుల సమైఖ్య అధ్యక్షురాలు నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ అధ్యక్షతన పూలే జయంతి నిర్వహించారు. **కొత్తపేట** జ్యోతిరావ్ పూలే జయంతిని ప్రతి ఏటా ప్రభుత్వం ఏప్రిల్ 11 వ తేదీని సెలవ దినంగా ప్రకటించాలని కోరుతూ మండల యువ శెట్టి బలిజ సంఘ సభ్యులు తహాశీల్దార్ జిడి.కిషోర్ బాబు కి మంగళవారం వినతి పత్రం అందించారు. **కాట్రేనికోన** ఎంపిడిఒ కార్యాలయంలో జ్యోతిరావ్ పూలే జయంతి నిర్వహించారు. **రామచంద్రపురం** ద్రాక్షారామలో గల పూలే సెంటర్ లో మైనార్టీ బీసీ సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు.

పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎల్‌సి ఐవి, కలెక్టర్ హిమాన్షు శుక్లా

అంబాజీపేటలో పూలే జయంతి నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

రాజోలు నూతన ఎస్‌ఐగా పృథ్వీ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-రాజోలు

జి.పృథ్వీ

రాజోలు ఎస్‌ఐగా జి.పృథ్వీ బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంగ ళవారం స్టేషన్ సిబ్బం ది, పలువురు ప్రము ఖులు ఆయ నకు శుభా కాంక్షలు తెలియ జేశారు. ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రజలకు నిరం తరం అందుబాటులో ఉంటూ, శాంతి భద్ర తలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని అన్నారు.

ప్రారంభిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

వెంకటేశ్వర ఉద్యాన వనం ప్రారంభం

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక వెంకటేశ్వర దేవస్థానం సన్నిధిలో అమలాపురం లయన్స్ క్లబ్ శాశ్వత నిర్మాణంలో భాగంగా మంగళవారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జంపన సుమన్ వర్మ తండ్రి జంపన సూర్యనారాయణ రాజు (జకార్ రాజు) జ్ఞాపకార్థంతో రూ.6లక్షలతో నిర్మించిన స్వామివారి ఉద్యానవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానిక ముఖ్య అతిథిగా అంబాసడర్ ఆఫ్ గుడ్ విల్ అవార్డ్ గ్రహీత పూర్వపు గవర్నర్ లయన్ డాక్టర్ బాదం బాలకృష్ణ విచ్చేశారు. విశిష్ట అతిథిలు గా పూర్వపు గవర్నర్, మల్టిపుల్ కౌన్సిల్ ఛైయన్ అనిల్ కుమార్, పూర్వపు గవర్నర్ లయన్ పిఎస్.శర్మ హాజరయ్యారు. ఆత్మీయ అతిథులుగా పూర్వపు గవర్నర్ లు లయన్ ముంజులూరు విశ్వేశ్వర, లయన్ వేలూరు సూర్యనారాయణ , లయన్ ఈశ్వర్ కుమార్, లయన్ బివియన్ రెడ్డి, లయన్ దాసరి తిరుమల రావు దేవస్థానం చైర్మన్ దూడల వెంకటవిరితాదేవి ఫణి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దూడల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

'కోటిపల్లి' ఆశీల వేలం ఖరారు

ప్రజాశక్తి - రామచంద్రపురం

కోటిపల్లి గ్రామపంచాయతీకి ఆశీల వేలం ఖరారు చేశారని, రూ. 2,53,500 ఆదాయం లభించినట్లు గ్రామ కార్యదర్శి మంగళవారం తెలిపారు. కె.గంగవరం మండలం కోటిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 2023 - 2024 సంవత్సరానికి ఒక సంవత్సర కాలం ఆశీలు వసూలు చేసుకోవడానికి కార్యదర్శి శాక రామకష్ణ, సర్పంచ్ పెమ్మాడి బేబీ సత్తిబాబు బహిరంగ వేలం నిర్వచించారు. రేవు అమ్మాజీ రావు రూ.2,53,500కు వేలంలో దక్కించుకున్నారు.

వడదెబ్బపై జాగ్రత్తలు తప్పనిసరి

ప్రజాశక్తి - ఆలమూరు

అడిషనల్ డిఎంహెచ్ఓ సుమలత

వేసవి కాలంలో అత్యంత ప్రమాదకమైనది వడదెబ్బ అని అడిషనల్ డిఎంహెచ్ఒ డాక్టర్ సుమలత అన్నారు. వడదెబ్బ బారిన పడకుండా వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను మంగళవారం ఆమె 'ప్రజాశక్తి' కి వెల్లడించారు. మనం అధిక ఉష్ణోగ్రతకు గురికావడంతో శరీరంలోని ఇమ్యూనిటీని కోల్పోయి ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సాధారణంగా ఎండ తీవ్రత, విశ్రాంతిలేని పనుల వత్తిడితో కలిగే అధిక వేడిని శరీరం తట్టుకోలేనప్పుడు ఇది సంభవిస్తుందన్నారు. వేడికి సంబంధించిన సమస్యలలో వడదెబ్బ చాలా తీవ్రమైనదన్నారు. వేడి వాతావరణంలో తరచూ వ్యాయామం, బరువైన పనులు చేసినప్పుడు సరియైన మోతాదులో ద్రవపదార్థాలని తీసుకోలేనప్పుడు వడదెబ్బకు గురవుతారని అన్నారు.

వడదెబ్బలో కనబడే అతి ముఖ్య లక్షణం స్పష్టంగా అధిక శరీర ఉష్ణోగ్రత(104) డిగ్రీల ఫారన్ హీట్ కంటే ఎక్కువ) దీనితో పాటు వ్యక్తిగత ప్రవర్తనలో మార్పులు కూడా కనబడుతాయన్నారు. ఇవి అయోమయం నుంచి అపస్మారక స్థితి వరకూ ఉండవచ్చును. వీటిపై నిత్యం ప్రజలకు సదస్సులు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తూ ఉంటామన్నారు.

ప్రాథమిక చికిత్స

వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే చల్లని తడి బట్టతో ఒళ్ళంతా అద్దుతూ వుండాలన్నారు. ఉష్ణోగ్రత పెరగకుండా రోగికి ఒఆర్ఎస్, ఉప్పు కలిపిన గ్లూకోజ్ నీటిలో కలిపి ఇవ్వాలి. ఎటువంటి మందులు వేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమలో ఆ చొప్పెల్ల, పెదపళ్ళ పిహెచ్‌సిల్లో స్థానిక వైద్యులు సువర్చల, భవానీ శంకర్, సూపర్వైజర్లు వెంకటేశ్వరరావు, బేబీ, రమణారావు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-మండపేట

ద్వారపూడిలో వైఎస్‌ఆర్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు అధ్యక్షతన మంగళవారం జరిగింది. కార్యక్రమానికి ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, గ్రామ సర్పంచ్ ఈతకోట కిన్నెర, ఉప సర్పంచ్ తులా శేషారావు, ఎంపిపి ఉండమట్ల వాసు, వైసిపి రాష్ట్ర నాయకులు దూలం వెంకన్న బాబు, కర్రి పాపారాయుడులు హాజరయ్యారు. ఎంఎల్‌సి తోట మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో అనంతరం జెడ్.మేడపాడు, ద్వారపూడి గ్రామాల 348 డ్వాక్రా సంఘాల మహిళలకు చెక్కును అందజేశారు.

వెదురుమూడిలో పూలే విగ్రహం తొలగింపు

అనుమతి లేదని తెలిపిన పోలీసులు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ఆందోళనకారులతో చర్చిస్తున్న పోలీసులు

వెదురుమూడి లో బిసిలు రహదారి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో జ్యోతిరావ్ పూలే విగ్రహాన్ని సోమవారం రాత్రి ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసుల మంగళవారం ఘటన స్థలానికి చేరుకొని పంచాయతీ, పోలీస్ సిబ్బందితో పూలే విగ్రహాన్ని తొలగించి పంచాయతీ కార్యాలయానికి తరలించారు. విగ్రహ ఏర్పాటుకు అనుమతి లేదన్న కారణంగా రామచంద్రాపురం డిఎస్‌పి బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మండపేట సిఐ శివ గణేష్, అంగర ఎస్‌ఐ బి.చంటి లు పోలీస్ సిబ్బందితో విగ్రహాన్ని తొలగించారు. దీంతో కొద్దిసేపు ఆ ప్రాంతంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి విడివి.లక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో పంచాయతీ స్థలాన్ని పంచాయతీ, రెవెన్యూ, అధికారుల అనుమతి లేకుండా సోమవారం రాత్రికి రాత్రే ఆక్రమించుకుని అందులో ఉన్న చెట్లను నరికివేసి సిమెంట్ దిమ్మ ను నిర్మించారు. పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేశారని దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మండపేట సిఐ శివ గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. దీనిపై జిత్తుక వీర్రాజు, అనుసూరి వెంకటరమణ, ఇళ్ల రాంబాబు ,లతో పాటు 51 మంది పై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ చంటి తెలిపారు.

అందరితో చర్చిస్తాం...

మండపేట ప్రజలు, అధికారులతో చర్చించి పూలే విగ్రహం ఏర్పాటు చేస్తామని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. ముందుగా ఈవిషయం తెలుసుకుని మంగళవారం ఉదయం ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పోలీస్ స్టేషన్ కు చేరుకుని బిసి నాయకులకు సంఘీభావం తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరిగి పూలే విగ్రహం ప్రతిష్ఠించేవరకూ పార్టీలకు అతీతంగా ఆందోళన చేపడతామన్నారు. అయితే మంగళవారం సాయంత్రం పోలీస్ స్టేషన్‌కు ఎంఎల్‌సి తోట బిసి సంఘం నాయకులతో వెళ్లి పోలీసులతోఈ విషయంపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విషయాన్ని రాజకీయం చేయరాదన్నారు.

మండపేటలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి తోట

నేరాలు ఘోరాలు

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - కడియం

తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కాలువలో వేమగిరి ఎయిర్‌టెల్ సెల్ టవర్ ఎదురుగా గుర్తు తెలియని మృతదేహం మంగళవారం లభ్యమైందని కడియం పోలీసులు తెలిపారు. సుమారు 55 నుంచి 60 ఏళ్ల వయస్సు ఉంటుందని, ఆచూకీ తెలిసిన వారు కడియం పోలీసులకు సమాచారం అందివ్వాలని కోరారు.

తమ్ముడిపై కోపంతో కలుపు మందు తాగిన అన్న

ప్రజాశక్తి - సీతానగరం

తమ్ముడిపై కోపంతో కలుపు మందు తాగి అపస్మారక స్థితికి చేరాడో అన్న. ఈ ఘటన సోమవారం రఘుదేవపురంలో చోటు చేసుకుంది. గ్రామానికి సూర్య నారాయణకు ఇద్దరు కుమారులు. వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. పెద్ద కుమారుడైన ప్రవీణ్ కుమార్ సోమవారం రాత్రి ఎనిమిది గంటలకు భోజనం చేయడానికి సిద్ధపడ్డారు. కూర విషయంలో తమ్ముడితో వివాదం జరిగింది. ఈ సమయంలో కోపంతో ఇంట్లో ఉన్న కలుపు మందును ప్రవీణ్‌కుమార్ తాగాడు. అపస్మారక స్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు గమనించి వైద్యం నిమిత్తం 108లో రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి - యంత్రాంగం

వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. వివరాలు ఇవి.

అమలాపురం అమలాపురం స్థానిక ఆదిత్య కాలేజీ ఎదురుగా మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అమలాపురం మున్సిపల్ కాలనీకి చెందిన బైరిశెట్టి బాబి ఘటనా స్థలంలోనే మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బాబి తన విధుల్లో భాగంగా ఉదయాన్నే సుబ్బారాయుడు చెరువు వద్ద పని నిమిత్తం వెళుతుండగా వెనక నుండి వేగంగా వచ్చిన మట్టి డాక్టర్ ఢీకొంది. దీంతో అతను మృతి చెందాడు. బాబి మృతదేహాన్ని అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడు బాబి మున్సిపల్ పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్నారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు. బాబి మృతి పట్ల పారిశుధ్య కార్మికులు సంతాపాన్ని వ్యక్తం చేశారు. **నల్లజర్ల** నల్లజర్ల నుంచి కొవ్వూరు వెళ్లే 16వ నెంబరు జాతీయ రహదారిపై అప్పన్న పాలెం కాలనీ వద్దగల సర్వీస్ రోడ్డులో సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏలూరు జిల్లాపుల్ల గ్రామానికి చెందిన కొండేటి రాము(43) మృతి చెందాడని పోలీసులు తెలిపారు. రాము వర్క్‌షాపులో నల్లజర్ల మండలంలోని నభీపేటలో ఓ ప్రైవేట్ జీడిగింజల ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. విధులకు హాజరయ్యేందు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. వాహనం అదుపుతప్పడంతో పడిపోయాడు. తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

కుక్కకాటులో గాయపడిన వృద్ధురాలు

పిచ్చి కుక్క దాడిలో 20 మందికి గాయాలు

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలో పిచ్చికుక్క దాడిలో 20 మందికి పైగా గాయపడ్డారు. మంగళవారం ఉదయం స్థానిక బొబ్బా విజయలక్ష్మి హాస్పిటల్, కలువపువ్వు సెంటర్, అక్షర స్కూల్ తదితర ప్రాంతాల్లో పిచ్చికుక్క పలువురిపై దాడి చేసి గాయపరిచింది. బడికి వెళ్తున్న చిన్నారులు, పట్టణ ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేశారు. స్వైరవిహారంతో పట్టణ ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పిచ్చికుక్కను బంధించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. రాబిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని బాధితులందరికీ వైద్య సహాయాలు అందిస్తున్నామని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ఉమామహేశ్ తెలిపారు.

గోదావరిలో దూకి యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి - యానాం

కాకినాడ న్యూపోర్టు రైల్వే స్టేషన్ సమీపంలోని వెంకటేశ్వర నగర్‌కు చెందిన చదక వీరదుర్గాప్రసాద్(33) మంగళవారం ఉదయం యానాం బాలయోగి వారధిపైనుంచి గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు. మృతదేహాన్ని పరిశీలించగా ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్ లభ్యం కాగా వాటిలో అడ్రస్సు బట్టి ఈవిషయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసినట్లు తెలిపారు. దుర్గాప్రసాద్ బిఎస్‌సి బయోటెక్నాలజీ చదివాడని 2018లో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి పరీక్ష రాశాడని అయితే ఎంపిక కాలేదన్నారు. దానితో మానసికంగా కుంగిపోయాడన్నారు. కాకినాడ కోర మండల్ ఫర్టిలైజర్స్‌లో సెక్యూరిటీ గార్డుగా పని చేశాడని దుర్గాప్రసాద్ తల్లి విలపిస్తూ తెలిపింది. మంగళవారం ఉదయం యానాం వచ్చిన దుర్గాప్రసాద్ స్థానిక బాలయోగి వారధి పైనుంచి గోదావరిలో దూకాడంతో అక్కడే ఉన్న ఎస్ఐఆర్ జెట్టి వద్ద ఉన్న కార్మికులు అది చూసి వెతికి ఒడ్డుకు చేర్చినప్పటికీ అప్పటికే అతను మృతి చెందాడని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నూకరాజు తెలిపారు.

ఆటపాటలతో విద్యార్థుల సందడి

ప్రజాశక్తి-కొత్తపేట

క్రాంతి భారతి విద్యాసంస్థలలో మంగళవారం "సమ్మర్ కిడ్స్" ప్రోగ్రాం నిర్వహించారు. 6వ తరగతి నుంచి 9 తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు. ఉదయం నుంచి ఇంగ్లీష్‌లో స్కిట్, డ్యాన్స్, సింగింగ్‌తో పాటు ఆటలతో సరదా సరదాగా సాయంత్రం వరకు గడిపారు. పోటీల్లో విజేతగా నిలిచిన వారిని స్కూల్ డైరెక్టర్ తోట సత్యవాణి, తోట వెంకటేశ్వరరావు, రమాదేవి ఉపాధ్యాయులు అభినందించారు.

యానాం వార్తలు

పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్ ఏ ఓ మునిస్వామి, అధికారులు

ఘనంగా మహాత్మ పూలే జయంతి

ప్రజాశక్తి - యానాం

జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సమాచార శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ బాలికల ప్రాంగణంలో ఉన్న పూలే విగ్రహానికి ఆర్ఎఓ మునిస్వామి, ఎస్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చింతపల్లి కృష్ణ సుధాకర్, ఎస్‌పి రఘునాయగన్, ఎస్‌ఐ శేరు నూకరాజు తదితరులు నివాళులర్పించారు. పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

15 నుంచి వేట నిషేధం అమలు

పుదుచ్చేరి ప్రభుత్వం ఆదేశాల మేరకు యానాంలో ఈనెల 15 నుంచి జూన్ 14 వరకు వేట నిషేధం అమల్లోకి ఉంటుందని మత్స్యశాఖ అధికారి డి గౌతయ్య మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని ఆయన తెలిపారు. మత్స్యకారులు తమ యొక్క బోటులు, ఇంజన్ నావలు, వలలు, వేట పరికరాలు సురక్షితమైన ప్రదేశాలకు భద్రపరుచుకోవాలని కోరారు. మత్స్య కారులందరూ వేట నిషేధ ఆదేశాలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.

అధికారుల వైఖరి మార్చుకోకపోతే ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటా

- ఎంఎల్ఎ అశోక్

ప్రభుత్వ అధికారుల వైఖరి మార్చుకోకపోతే ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటానని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షా సమయంలో ప్రభుత్వం ముందుంచిన 17 డిమాండ్లలో ఆరు డిమాండ్లను తక్షణం ఆమోదిస్తూ పనులు చేపట్టాలని ఆదేశించినప్పటికీ ఇప్పటి వరకు సంబంధిత అధికారులు పనులు ప్రారంభించ లేదని వారిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆర్ఎఓ మునిస్వామిని కోరారు. మంగళవారం ఆర్ఎఓ ఛాంబర్లో సమావేశం జరిపారు. తన నిరాహార దీక్షా సమయంలో సిఎస్ఆర్ నిధులనుంచి 6 పనులను తక్షణం చేయాలని దీక్షా విరమణ సమయంలో హోంమంత్రి నమశ్శివాయం స్పష్టం చేశారన్నారు. కాని ఇప్పటివరకు పనులు ప్రారంభించకుండా పిడుబ్బడి అధికారులు కాలయాపన చేస్తున్నారని, నిర్లక్ష్య వైఖరిపైన పనులు నిలిపివేతపైన తనకు కారణాలతో సహా నివేదిక ఇవ్వాలని ఆర్ఎఓను స్పష్టం చేశారు. అదేవిధంగా ఎంఎల్ఎ, ఎంపి ల్యాడ్ నిధులు విడుదలయ్యాయని ఆ విధంగా 5 నెలలు కావస్తున్నా పనులు ప్రారంభించలేదని, ప్రజాసమస్యలపై అధికారులు విలువ లేకుండా పోతోందని పనులు ప్రారంభించకపోతే సహించేది లేదన్నారు. ప్రస్తుత వేసవిలో తాగు, సాగునీరు ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని అందుకు అనుగుణంగా కార్యచరణ చేపట్టినట్టు పిడబ్ల్యుడి జెఇ నాగరాజు తదితరులు తెలిపారు. సమావేశంలో అధికారులు జ్యోతిరాజా, ప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్ఎఓ మునిస్వామి తో చర్చిస్తున్న ఎంఎల్ఎ అశోక్

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

యానాంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ పువ్వుల వీరభద్ర స్వామి తెలిపారు. ఈ మేరకు స్థానిక ప్రధాన రహదారుల రోడ్ల పైన పార్కింగ్ నో పార్కింగ్ సెయింటింగ్‌లను వేయించారు. నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే వాహనాలు నిలుపాలని, ఈ విషయాన్ని వాహనదారులు గమనించాలని కోరారు. నో పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు నిలుపకుండా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా సహకరించాలని కోరారు. నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మహిళా పోలీసులకు ప్రశంసా పత్రాలు అందించిన ఎస్‌పి రవీంద్రనాథ్‌బాబు

మహిళా పోలీసులకు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల ప్రాంతాలలో పనిచేస్తున్న ఐదుగురు మహిళ పోలీసులకు ప్రశంసా పత్రాలు, నగదు రివార్డును జిల్లా ఎస్‌పి ఎం. రవీంద్రనాథ్ బాబు అందజేశారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా గడచిన మార్చి నెలలో గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న ముద్దాయిలను పట్టించడంలోను, బాల్య వివాహాలను ముందస్తు సమాచారంతో నివారించడంలోను, మానసిక స్థితి సరిగా లేని మహిళను గుర్తించి వారి బంధువులకు అప్పగించడం వంటి అంశాలలో మహిళా పోలీసులు చూపిన చొరవ ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా మహిళా పోలీసులు బెండపూడి గ్రామం పాలెపు నిర్మలా రాజ్, రౌతులపూడి గ్రామం జి చిన్నారి, తిరుమాలి గ్రామం ఎస్ గాయత్రి, దుగ్గిరాల వీధి, కాకినాడ పట్టణం సాధనాల నవ్యశ్రీ, మాధవపట్నం గ్రామం కోలా గంగాభవానికు ప్రశంసా పత్రాలు అందజేశారు.

పరిశ్రమల వార్షిక సర్వేపై వర్క్‌షాప్

ప్రజాశక్తి - కాకినాడ

పరిశ్రమల వార్షిక సర్వే (ఎఎస్ఐ)పై ప్రత్యేకంగా వర్క్‌షాప్ నిర్వహించినట్లు జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) కాకినాడ ఆఫీస్ ఇన్‌ఛార్జ్ బి.ప్రసాద్‌బాబు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని శాంపిల్ సర్వే కార్యాలయం ఏటా పరిశ్రమల సమాచార సేకరణకు వార్షిక సర్వే నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగానే జాతీయ గణాంక చట్ట పరిధిలో పరిశ్రమల సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంపెనీ చట్టంలో నమోదైన పారిశ్రామిక యూనిట్లకు ఇప్పటికే నోటీసులు అందజేశామని నెల రోజుల్లోగా ఎఎస్ఐ రిటర్న్‌లు సమర్పించాల్సి ఉంటుందని వెల్లడించారు. రిటర్న్‌లను ఆన్‌లైన్ విధానంలో ఎలా సమర్పించాలనే దానిపై అవగాహన కల్పించేందుకు ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించినట్లు తెలిపారు. అదే విధంగా జరిమానాలు నివారించేందుకు చేపట్టాల్సిన చర్యలను వివరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ స్టాటిస్టికల్ అధికారులు ఆర్.శ్రీనివాస్, ఇ.రమేష్, యు.బేబీ కుమారి, ఏడీ కృపానిధి తదితరులతో పాటు 50 పారిశ్రామిక యూనిట్ల ప్రతినిధులు హాజరయ్యారు.

గిరీష్ బాబు కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాటాలు

- మాజీ ఎంపి హర్షకుమార్

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక బలుసుల పేటకు చెందిన అలపు గిరీష్ బాబు కుటుంబానికి న్యాయం చెయ్యకుంటే దశలవారీ ఆందోళనలు చేపట్టనున్నట్లు మాజీ ఎంపీ హర్షకుమార్ హెచ్చరించారు. మంగళవారం పోలీసుల వేధింపుల కారణంగా ఆత్మహత్యకు పాల్పడిన అలపు గిరీష్ బాబు కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు జరుగుతున్న ప్రతి అన్యాయం దాడుల వెనుక వైసిపి రాష్ట్ర ప్రభుత్వం హస్తం ఉందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా శిరోముండనం, శృంగవృక్షం దళిత యువకుడు మృతి కేసుల్లో ప్రభుత్వం వ్యవహరించిన తీరు ఏమీ లేదన్నారు. దళితులను హింసలకు గురి చేయడంతో పాటు దళిత పథకాలను అంతం చేస్తున్న ప్రభుత్వంగా వైసిపి తయారయ్యిందన్నారు. రాష్ట్రంలో ఎన్ని అరాచకాలు జరుగుతున్న ముఖ్యమంత్రి జగన్ దళితులకు ఏమాత్రం న్యాయం చేయడం లేదన్నారు. ఈ సంద ర్భంగా వైసిపి ఉన్న దళిత నాయకులను ఆయన ఉద్దేశించి మాట్లాడుతూ మొదట మీరు పార్టీ నుంచి బయటకు వచ్చి తరువాత పార్టీలో ఉన్న దళిత ప్రజలందరికి బయటకు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా గిరీష్ బాబు ఆత్మహత్య జరిగి సంవత్సరంకాలం దాటిన దానికి కారకులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని తక్షణ వారిపై చర్యలు చేపట్టి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే దశల వారీ ఆందోళన కార్యక్రమాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టనున్నట్లు మాజీ ఎంపీ హర్ష కుమార్ హెచ్చరించారు. కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు పిట్ట జానకి రామారావు, కాపారపు కుమార్ పాల్గొన్నారు.

17న సహకార ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి - పిఠాపురం

తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 17న సిఐటియు ఆధ్వర్యంలో సహకార ఉద్యోగులు ధర్నా విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కడగల ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సహకార ఉద్యోగులకు జీవో 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సహకార ఉద్యోగులు కథ మూడు సంవత్సరాలుగా దసరా వారి ఉద్యమాలు చేపట్టిన ఫలితం లేకుండా పోయిందన్నారు. పిఎసిఎస్‌లో 50 శాతం వాటా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం, ఆర్‌బిఐ లను పిఎసిఎస్‌లో విలీనం చేస్తూ 1964 చట్టానికి సవరణ చేయడం రద్దు చేయాలని తదితర సమస్యలపై ఈ నెల 17న కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాకు జిల్లాలోని సహకార ఉద్యోగులందరూ విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

సైన్స్ పరీక్షకు రెండు బుక్‌లెట్లు

10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సంచాలకుల సూచన

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఈ నెల 13వ తేదీ గురువారం జరగనున్న 10వ తరగతి సైన్స్ పరీక్ష రాసే విద్యార్థులకు ప్రశ్నాపత్రం ఒకటి ఇచ్చినప్పటికీ ఆన్సర్ బుక్‌లెట్లు రెండు ఇస్తారు. 10వ తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు ఈ సందర్భంగా ఫిజికల్ సైన్స్ (పి.ఎస్),న్యాచురల్ సైన్స్ (ఎన్.ఎస్)లకు పరీక్షకు ప్రశ్నా పత్రం ఒక్కటే ఇచ్చినప్పటికీ జవాబులు రాసేందుకు ఆన్సర్ షీట్ బుక్‌లెట్లు రెండు ఇవ్వను న్నారు. 10 సైన్స్ పరీక్ష గురువారం జరగనున్న నేప థ్యంలో విద్యార్థులు రెండు ఆన్సర్ బుక్లెట్లలో రాయడం మర్చి పోకుండా గుర్తు చేసుకోవాలి.ప్రశ్న పత్రంలో 1 నుండి 16 వరకూ ఫిజికల్ సైన్స్ (పి.ఎస్), 17 నుండి 33 వరకూ (న్యాచురల్ సైన్స్) ఎన్.ఎస్ ప్రశ్నలు ఉంటాయి. ఈ విషయాన్ని పరీక్ష రాసే విద్యార్థులు గుర్తు పెట్టుకోవాలని ప్రభుత్వ పరీక్ష సంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు. రెండూ బుక్ లెట్స్ ఒకేసారి ముందుగా అందరికీ ఇవ్వడం జరుగుతుంది. మొత్తం 315 గంటల సమయంలో ముందు 15 నిమిషాలు ప్రశ్న పత్రాన్ని క్షుణ్ణంగా చదివి బాగా అర్థం చేసుకొని జాగ్రత్తగా గమనించాల్సిన అంశం పిఎస్‌లో రాయాల్సిన ప్రశ్నలు పి.ఎస్ జవాబు పత్రంలో అలాగే ఎన్ఎస్‌లో రాయాల్సిన ప్రశ్నలు ఎన్.ఎస్ జవాబు పత్రంలో రాస్తు న్నారా లేదా అనేదే పరిశీలించడం ముఖ్యమైనది. సిలబస్ ఎక్కువగా ఉన్నప్పటికీ ఒక రోజు గ్యాప్ సమయం ఉన్నది కాబట్టి చక్కగా చదివిన అంశాలనే మరలా రివిజన్ చేసుకొని ఒక మార్కు, రెండు మార్కులు ప్రశ్నలు అన్నిటిని మరోసారి నేమరు వేసుకొని సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. దైర్యంతో, ఆత్మ విశ్వాసంతో పరీక్ష రాయాలని సూచించారు. ఈ మేరకు ఆయా హైస్కూల్ హెచ్‌ఎంలకు ఈ సూచనలు జారీ చేశారు.

ప్రథమస్థానం, ద్వితీయ స్థానాల విజేతలతో ఆదిత్య సిబ్బంది

ఆదిత్య ఛాంపియన్ ట్రోఫీ విజేత 'ఇసిఇ'

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ క్యాంపస్‌లో గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఆదిత్య ఛాంపియన్ ట్రోఫీ-2023 క్రికెట్ పోటీలు మంగళవారంతో విజయ వంతంగా ముగిశాయి. తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస రెడ్డి మాట్లా డుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమే అని క్రీడలవల్ల దేహదారుఢ్య క్రమశిక్షణ, పోటీతత్వం పెంపొందుతాయి అని అన్నారు. ఫిజికల్ డైరెక్టర్ సి.హెచ్ మురళీమోహన్ మాట్లాడుతూ మొత్తం 82జట్లు పోటీలలో పాల్గొనగా ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన తతీయ సంవత్సరం ఇసిఇ జట్టు విన్నర్‌గా నిలిచి ట్రోఫీతో పాటు రూ.12000 బహుమతి గెలుపొందగా, ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఫైనల్ ఇయర్ మెకానికల్ జట్టు రన్నర్‌గా నిలిచి ట్రోఫీతో పాటు రూ.8000 బహుమతి సాధించినట్లు తెలిపారు. కార్యక్ర మంలో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ అదిరెడ్డి, డీన్ జె.డి.వెంకటేష్, ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

అరట్లకట్టలో వేసవి జలాశయం పరిశీలన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సి.హెచ్. నాగ నరసింహారావు మంగళవారం అరట్లకట్ట లోని వేసవి జలాశయాన్ని సందర్శించారు. కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, కలెక్టర్ కృతికా శుక్ల, కమిషనర్ మహేష్ కుమార్ రావిరాల ఆదేశాల మేరకు వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి అరట్లకట్టలో సందర్శించారు. అనంతరం ఎడిసి నాగ నరసింహారావు మాట్లాడుతూ వేసవి జలాశయాన్ని పూర్తిగా నింపేందుకు ప్రస్తుతం 8 సబ్మెర్సిబుల్ పంప్ సెట్లను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో 120 హెచ్ పి 4, 30 హెచ్ పి 2, 20 హెచ్ పి- 2 పంపుసెట్లు ఉన్నాయన్నారు. పంపింగ్ సమయంలో అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయంగా అదనపు జనరేటర్‌లను కూడా ఏర్పాటు చేశామన్నారు. వేసవి జలాశయంలో నీటి నిలువ సామర్థ్యం 6.5 మీటర్లు కాగా, ఇప్పటివరకు 3.2 మీటర్లు పూర్తయిందన్నారు. రానున్న వారం రోజులలో పూర్తిస్థాయిలో జలాశయం సామర్థ్యం మేరకు నిల్వచేసే అవకాశం ఉంటుందన్నారు. అలాగే సామర్లకోట లోని సాంబమూర్తి రిజర్వాయర్ లో కూడా పూర్తిస్థాయిలో మంచినీటి నిల్వ లు అందుబాటులో ఉంటాయన్నారు. ఆ మేరకు ఇరిగేషన్ అధికారులు కూడా స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు తీసుకున్న చర్యలు, కృషి కారణంగా రానున్న వేసవిలో ఎటువంటి మంచినీటి ఎద్దడి ఏర్పడే అవకాశం లేదని, ప్రజ అవసరాల మేరకు సమృద్ధిగా నీరు అందించగలమని ఎడిసి చెప్పారు. ఆయన వెంట వాటర్ వర్క్స్ డిఈ ప్రభాకర్, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

'ప్రకృతి' సాగు చేపట్టాలి

ప్రజాశక్తి - పిఠాపురం

రైతన్నలు రబీ పంటల కోతల అనంతరం ప్రకృతి వ్యవసాయ పంటలను నాటుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి, ప్రకృతి వ్యవసాయ డిపిఎం కె.ఎల్లెజా పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని రమణక్కపేట గ్రామపంచాయతీ వద్ద పచ్చి రొట్ట, కూరగాయలు, చిరు ధాన్యాలు మొదలగు 31రకాల ప్రకృతి వ్యవసాయ విత్తనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి అనంతరం సాగుచేసిన పచ్చిరొట్ట వచ్చే పంటలకు ఎరువుగాను, పశు వులకు మేతగాను కూడా వాడుకోవచ్చు అన్నారు. కాయకూరలు చిరుధాన్యాలతో రైతులు ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ సాగును పొందిన వన పంటలు మధ్యలో కూడా సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మహిళ సర్పంచ్ పిడుగు కృష్ణారావు, ఎంపిఇఒ డాడిశెట్టి దివ్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మజ్జి నాగేశ్వరరావు, కొండేటి రాజా రత్నం, ముదర ఏసుబాబు, పొనగంటి వెంకటలక్ష్మి, సోమాల బుజ్జమ్మ, సన్నపు సత్యవేణి ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయ విత్తనాలను ప్రదర్శిస్తున్న వ్యవసాయ సిబ్బంది

తూర్పుపాకలులో డ్రైయిన్ పూడిక తీత పనులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం తూర్పు పాకల గ్రామంలో ప్రస్తుత వేసవిలో ప్రజలు రోగాల బారిన పడకుండా సర్పంచ్ అన్నపూర్ణ ఆదేశాల మేరకు పంచాయతీ ఆధ్వ ర్యంలో మంగళవారం డ్రెయిన్ పూడిక తీతపనులు ప్రారంభించారు. ఈ పనులను గ్రామ వైసిపి ఇన్చార్జ్ పడాల వీర రాఘవులు పర్యవేక్షించారు.

పార్కులో తాగునీటి సౌకర్యం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

స్థానిక బోట్ క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘ సభ్యుడు ఐరెడ్డి వెంకట్రావు పార్కు సందర్శకుల దాహార్తిని తీర్చడానికి గాను మంచి నీటి సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ ఎండల తీవ్రత వల్ల ఉద్యానవనంలో వాకింగ్ చేసే వాకర్స్, పార్కు సందర్శకుల సౌలభ్యం కోసం మంచినీటి సౌకర్యాన్ని కల్పించిన వెంకట్రావు సేవా తత్పరత అభినందనీయమన్నారు.

వాకలపూడిలో సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు వాకలపూడి గ్రామంలో మంగళవారం సచివాలయం-3 ప్రారంభం చారు. అనంతరం, విద్యుత్ దీపాలు తొలగు తుండగా దడని పరిపాలన ప్రజలకు చేరువ కావాలనే ప్రధాన లక్ష్యంతో సిఎం జగన్ ఈ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

'జగన్ పాలనలో అన్నీ సమస్యలే..'

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ఒకే ఒక్క ఛాన్స్ వల్ల జగన్ పాలనలో ప్రజలకు అన్నీ సమస్యలేనని కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి అన్నారు. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గం కాకినాడ రూరల్ మండల కేంద్రం కొవ్వాడ గ్రామంలో ఇంటింటికి మీ అనంతలక్ష్మి ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పని తీరును అడిగి తెలుసుకుంటూ ప్రజల సమస్యలను విని ప్రభుత్వ పనితీరుపై విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ పాలనా తీరు పై విచారం వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మట్ల ప్రకాశ్ గౌడ్, నరుకుర్తి ప్రసాదు, కమ్మ శీను, చేకూరి వెంకట్రావు మాళ్ళ రామకృష్ణ, దుళ్ళ సత్యనారాయణ, పెంకె వీరబాబు దంగేటి వెంకటరమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఇంజరంలో 'జగనన్నే మా భవిష్యత్'

ప్రజాశక్తి - తాళ్లరేవు

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఇంజరం పంచాయతీలో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. పంచాయతీ సర్పంచ్ ముద్దాల శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో గోపాలపురం గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ఇంటింటికి అతికించారు. **పెద్దాపురం** పెద్దాపురం పట్టణ పరిధిలోని పలు వార్డులలో మంగళవారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, వైసిపి కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. **గండేపల్లి** మండలం ఎన్టీఆర్ రాజాపురంలో జడ్‌పిటిసి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు ఆధ్వర్యంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్, రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటింటా తిరిగి ప్రభుత్వ పథకాలు అందించిన తీరు తెలుసుకున్నారు.

రఘురామ్‌తో ఆక్వా రైతులు

విద్యుత్ సబ్సిడీ కోసం ఆక్వా రైతుల వినతి

ప్రజాశక్తి - కాట్రేనికోన

ఐదేళ్ల కాలంలో తొలగించిన ఆక్వా రైతుల విద్యుత్ సబ్సిడీ జాబితాను పునరుద్ధరించాలని ఏపి సిడా ఫ్రెస్ వైస్ చైర్మన్ వడ్డీ రఘురామ్‌ను ఆక్వా రైతు సంఘం గౌరవ అధ్యక్షులు తృణపల్లి నాగభూషణం విన్నవించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సుమారు 1200 విద్యుత్ సర్వీసులు సబ్సిడీ కోల్పోవడంపై పలువురు రైతులు రఘురామ్‌ను తాడేపల్లిగూడెంలోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఆక్వా రైతులు కోటిపల్లి ధర్మారావు, తృణపల్లి గ్రామ భూషణం, తదితర రైతులు కలిసి అర్హత ఉండి విద్యుత్ సబ్సిడీను ఆక్వా రైతులు ఏవిధంగా నష్టపోతున్నారో ఆయనకు వివరించారు. వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని రఘురామ్ హామీ ఇచ్చారన్నారు.

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

వారం రోజులుగా వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. ఉదయం పది గంటలు దాటిందంటే చాలు సుమారు 38 డిగ్రీలకు చేరుకుంటున్నాయి. ఇక మధ్యాహ్న సమయానికి 39 డిగ్రీలు వేడి నమోదవుతున్నాయి. ఎండ వేడికి తాళలేక చిన్న పిల్లలు, వద్దులు అల్లాడి పోతున్నారు. మెయిన్ రోడ్లులో జన సంచారం లేక కర్ఫ్యూ వాతావరణం నెలకొని ఉంది. ఏప్రిల్‌లో ఎండ వేడికి వడ దెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని చెప్తున్నారు. రాబోయే రోజుల్లో 40 డిగ్రీలు పైగా ఎండలు నమోదయ్యే అవకాశం ఉందని నిపుణులు తెలియజేస్తున్నారు.

నిర్మానుష్యంగా రహదారి

గౌడ సాధికారిక సమితి కన్వీనర్‌గా ఆదినారాయణ

ప్రజాశక్తి-కొత్తపేట

అమలాపురం పార్లమెంట్ జిల్లా టిడిపి గౌడ సాధికారిక సమితి కన్వీనర్‌గా మిద్దె ఆది నారాయణ నియమితులయ్యారు. నియోజకవర్గం ఆలమూరు మండలం పొడగట్లపల్లికి చెందిన వెలుగుబంట్ల త్రిమూర్తులు, ఆత్రేయపురం మండలం వెలిచేరు మాజీ సర్పంచ్ మిద్దె శ్రీరామమూర్తి, ఆలమూరు మండలం జొన్నాడకు చెందిన వీర గోపాలకృష్ణ నియమితులయ్యారు. వీరంతా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావును ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా వారిని బండారు అభినందించారు. ఆయన మాట్లాడుతూ టిడిపి బిసిల్లో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తుందని గుర్తు చేశారు.

మహారాజశ్రీ 5వ అడిషినల్ జిల్లా జడ్జి వారి కోర్టు :: రాజమహేంద్రవరం

I.A.No. 415/2021

O.S.No. 205/2016

పిటీషనర్: M/s. శ్రీ S.V.R.K. పాలిప్లస్, రిజిష్టర్ పార్ట్‌నర్‌షిప్ ఫర్మ్, Rep. by its మేనేజింగ్ పార్ట్‌నర్ ఎ.వెంకటేశ్వరరావు (డెడ్), Rep. by its పార్ట్‌నర్ అనపర్తి సత్యభామ కుమారి ...పిటీషనర్లు /వాదులు

మరియు

ఆర్-2) దామరాజు కనకపల్లి, భర్త: రామచంద్రరావు, హిందూ, వయస్సు 55 సం॥లు, R/o. శ్రీరక్ష అపార్ట్‌మెంట్, సోమాలమ్మ టెంపుల్ వీధి, శ్యామల నగర్, రాజమహేంద్రవరం.

...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

ప్రకటన

పై నెంబరు దావా గ్రంథములో శ్రీ కోర్టు వారి డిస్మిస్ ఉత్తర్వులు రద్దు చేయమని కోరుతూ దాఖలు చేసిన పిటీషను ఐ.ఏ.నెం. 415/2021లో పై 2వ రెస్పాండెంటు దామరాజు కనకపల్లి గారి హాజరు నిమిత్తం ది.28-04-2023వ తేదీకు వాయిదాపడినది. కావున పై ఐ.ఏ.నెం. 415/2021 పిటీషనుకు 2వ రెస్పాండెంటు అయిన దామరాజు కనకపల్లి పై తెలుపబడిన తేదీలు ఉన్న ఎడల పై తేదీ ది.28-04-2023వ తేదీ ఉదయం గం॥ 10:30 నిజ లకుపయుత సమయంనకు గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తెలియజేసుకోవలెను లేని ఎడల వారి పరోక్షముగా పై పిటీషను ఐ.ఏ.నెం. 415/2021ను శ్రీ కోర్టు వారు తీర్మానించు దురని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

సి.హెచ్.వెంకటేశ్వరరావు,

సి.హెచ్.దత్త కృష్ణ నిఖిల్,

రాజమండ్రి, 25-3-23. పిటీషనరు తరుపు అడ్వకేట్, రాజమండ్రి.

వేలం ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి సముఖమునకు

ఇ.పి.నం. 96/2017

ఇన్ ఓ.ఎస్.నెం. 9/2014

డి.హెచ్.ఆర్: చిరోదిల రాజ్ కుమార్

జె.డి.ఆర్: ఆకుల సత్తిబాబు

పై నెంబరు డిక్రీ బాకీకి జె.డి.ఆర్. తాలూకు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని పై కోర్టు వారి ఎదుట ది.01-05-2023వ తేదీ ఉదయం గం॥ 10:30 నిజ లకుపయుత వేలం కాబడును. కావలసిన వారు పాడుకోవచ్చును. మిగతా వివరములు పై కోర్టు వారి నజరత్ ఆఫీసు నందు తెలియజేయబడును.

షెడ్యూల్

తూర్పు గోదావరి (ప్రస్తుతం కాకినాడ జిల్లా) జిల్లా, పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్ చెరిన పెద్దాపురం మండలం, పెద్దాపురం గ్రామం తాలూకు ఎస్.నెం. 223/2లో ya.1-00 సెంట్లు లేక 0-404 హెక్టార్లు వ్యవసాయ భూమి ఈ స్థాలతు హక్కులతో గల ఆస్తికి హద్దులు: **తూర్పు:** దున్న అచ్చిరాజు భూమి. **దక్షిణం:** కీలు అన్నవరం భూమి మరియు బొమ్మల మామిడి మాన్యం. **పడమర:** బొంగు నాగేశ్వరరావు భూమి. **ఉత్తరం:** బుదత రామ వీరమ్మ భూమి కొంత ఆము మరియు దున్న అచ్చిరాజు భూమి కొంత.

డి.హెచ్.ఆర్ కిమ్మత్తు : రూ.3,00,000/-

అమీనా కిమ్మత్తు : రూ.8,00,000/-

గమనిక: కోర్టు వారు ఇ.ఏ.నెం. 573/2018లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం తనఖా దస్తావేజు 2679/2013 తనఖా బాకీ లోబడి వేలం కాబడును గమనించగలరు.

చావలి కృష్ణారావు

డి.హెచ్.ఆర్. తరుపున అడ్వకేట్,

డో.నెం.9-1-32, ఫ్లీడర్ల వీధి, పెద్దాపురం, సెల్: 98667 33570

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, EAST GODAVARI DIVISION
Tenders invited from contractors for NIT No.1 & 2/2023-24, Dt. 11-04-2023 in 3 Districts (Kakinada, East Godavari & Konaseema) for 2 works Est. cost varies from Rs.3.50 Lakhs to Rs.10.00 Laksh. Last Date for Receipt of Tender Dt.24-04-2023 upto 4:00 P.M.
Note: For further details can be viewed at https://tender.eprocurement.gov.in or contact 0884-2378457
Sd/- V.LAKSHMANA REDDY
Executive Engineer, APEWIDC, Kakinada